వైభవంగా అమ్మవారి శోభాయాత్ర

అన్నపురెడ్డిపల్లి, అక్టోబర్ 25 : మండలంలో అమ్మవారి శోభాయాత్రను వైభవంగా నిర్వహించారు. బుధవారం మండల పరిధిలోని రాజాపురం మేదర్ బజార్‌లో ఏర్పాటు చేసిన మండపంలో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, పలు రకాల నైవేద్యాలను సమర్పించారు. గ్రామంలోని పురవీధుల్లో మేళతాళాలతో, కోలాట నృత్యాల నడుమ అమ్మవారిని ఊరేగింపుగా తరలించారు. భక్తులు అమ్మవారికి పూజలు చేసి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అమ్మవారిని నిమజ్జనానికి తరలించారు.

ముగిసిన విజయదశమి వేడుకలు

అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 25 : మండలంలోని పలు గ్రామాల్లో నవరాత్రుల సందర్భంగా ప్రత్యేక మండపాల్లో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహాలకు భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు. బుదవారం మండపాల్లో కొలువైన అమ్మవారి విగ్రహాల వద్దకు భారీగా భక్తులు తరలివచ్చి ట్రాక్టర్లపై ఉరేగించి, గ్రామ సమీపంలోని చెరువుల్లో నిమజ్జనం చేశారు. మహిళలు కోలాటం ఆడుతూ గ్రామాల చివరి వరుకు వచ్చి అమ్మవారి విగ్రహాలకు వీడ్కోలు పలికారు.

అమ్మా బైలెల్లినావే...

ఆకట్టుకున్న తీన్మార్ కోలాట నృత్యాలు

అశ్వారావుపేట టౌన్, అక్టోబర్ 25 : దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజుల పాటు భక్తులచే వైభవంగా పూజలు అందుకున్న అమ్మవారు బుధవారం ఊరేగింపు తీన్మార్ డప్పు వాయిథ్యాలు, కోలాట నృత్యాల నడుమ అమ్మవారిని నిమజ్జనానికి తరలించారు. ఉత్సవ విగ్రహాలను ప్రత్యేక వాహనాలలో ఉంచి అలంకరించి పట్టణ పురవీదుల్లో ఊరేగించారు.

అన్నపురెడ్డిపల్లి : మ్మవారిని ఊరిగేంపుగా తరలిస్తున్న భక్తులు

చింతల బజార్, నాయీ బ్రాహ్మణ బజార్, బీసీ కాలనీ, నంద మూరీనగర్, రామాలయం వీధుల్లో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహాలను నిమజ్జన వేడుకలను ఊరేగింపుగా తరలించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తరించారు.

అమ్మవారి అవతారాలతో ఆకట్టుకున్న చిన్నారులు

అశ్వారావుపేట టౌన్, అక్టోబర్ 25 : దసరా ఉత్సవాలలో భాగంగా పట్టణంలోని నాయీబ్రాహ్మణ బజార్‌లో నిర్వహించిన వేడుకల్లో మంగళవారం రాత్రి చిన్నారులచే నిర్వహించిన అమ్మవారి దశావతారాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా కనకదుర్గ అమ్మవారు మహిషాసురమద్దిని అవతారంలో మహిషాసుర సంహారాన్ని కళ్లకు కట్టినట్టుగా చిన్నారులచే చూపించారు. తొమ్మిదిరోజులు పాటు బతుకమ్మలతో సందడి చేయడంతో

అశ్వారావుపేట రూరల్ : అమ్మవారికి వీడ్కోలు పలుకుతున్న మహిళలు

పాటు కోలాట నృత్యాలతో అలరించిన మహిళలకు మోర్ల వెంకన్న, దండాబత్తుల నరేశ్ సాంప్రదాయాలను ప్రోత్సహించడంలో భాగంగా మహిళలకు ప్రత్యేక బహుమతులు అందజేశారు. ఈ వేడుకల్లో ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

దమ్మపేటలో...

దమ్మపేట రూరల్, అక్టోబర్ 25 : మండల వ్యాప్తంగా అమ్మవారి ఊరేగింపు వేడుకలు బుధవారం ఉత్సాహంగా జరిగాయి. తొమ్మిది రోజులు పాటు భక్తుల పూజలు అందుకున్న అమ్మవారి విగ్రహాన్ని ప్రత్యేక వాహనాలపై ఊరేగింపుగా ఆయా గ్రామాలలో నిమజ్జనాలకు తరలించారు. తీన్మార్ డప్పు వాయిథ్యాల నడుమ అమ్మవారి నిమజ్జన వేడుకలను అత్యంత వైభవంగా జరిగాయి.

ములకలపల్లిలో...

అశ్వారావుపేట టౌన్ : అమ్మవారి ఊరేగింపులో మహిళల నృత్యాలు

ములకలపల్లి, అక్టోబర్ 25 : మండల పరిధిలోని తిమ్మంపేటలో బుధవారం అమ్మవారి ఊరేగింపు, నిమజ్జన కార్యక్రమం కన్నులపండువగా సాగింది. దసరా మహోత్సవాల్లో భాగంగా శరన్నవరాత్రులు ముగించుకున్న అమ్మవారి విగ్రహాన్ని మేళతాళాల మధ్య నిమజ్జనానికి బయలుదేరగా భక్తుల ఆటపాటలు, కోలాటాలు, రికార్డింగ్ డ్యాన్సులతో సందడి వాతావరణం చోటుచేసుకుంది. పిల్లలు, భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి నిమజ్జన కార్యక్రమంలో పాల్గొని శోభాయాత్రను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు, భక్తులు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

బతుకమ్మల నిమజ్జనం

దమ్మపేట, అక్టోబర్ 25 : మండలంలోని ప్రకాశ్‌నగర్ కాలనీలో మహిళలు 9రోజుల పాటు బతుకమ్మలకు పూజలు నిర్వహించి ఆడిపాడారు. సద్దుల బతుకమ్మతో బతుకమ్మ వేడుకలు ముగిశాయి. చివరిరోజు మహిళలు వారు పేర్చిన బతుకమ్మలను గ్రామ శివారు వరకు ఊరేగింపుగా తీసుకువెళ్లి అనంతరం సమీపంలోని చెరువుల్లో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు, చిన్నారులు, కాలనీవాసులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

అశ్వారావుపేట టౌన్ : అమ్మవారి అవతారాలతో ఆకట్టుకున్న చిన్నారులు


దమ్మపేట రూరల్‌లో...

ములకలపల్లి : అమ్మవారిని నిమజ్జనానికి తరలిస్తున్న భక్తులు

మందలపల్లి ప్రకాష్‌నగర్ కాలనీలో బతుకమ్మలను సాగనంపుతున్న మహిళలు, చిన్నారులు

అంగన్‌వాడీ కేంద్రాలను సమర్ధవంతంగా నిర్వహించాలి

రికార్డులను పరిశీలిస్తున్న సీడీపీవో నిర్మలాజ్యోతి

అన్నపురెడ్డిపల్లి, అక్టోబర్ 25 : అంగన్‌వాడీ కేంద్రాలను సమర్ధవంతంగా నిర్వహించాలని సీడీపీవో నిర్మలాజ్యోతి అన్నారు. బుధవారం మండలంలోని పెంట్లం అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆమె సందర్శించారు. రికార్డులను పరిశీలించి టీచర్లకు తగిన సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాల్లో క్రమం తప్పకుండ పోషకాహారం అందించాలన్నారు. టీచర్లు సమయ పాలన పాటించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు గంగాజలం, అరుణ, అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

మిత్రుని కుటుంబానికి బాల్యమిత్రుల ఆర్థికసాయం

ములకలపల్లి, అక్టోబర్ 25 : మిత్రుని కుటుంబానికి బాల్యమిత్రులు ఆర్థికసాయం అందజేసిన సంఘటన మండలంలోని మాదారంలో బుధవారం చోటుచేసుకున్నది. మాధారం గ్రామానికి చెందిన కందుకూరి బాబూరావు కిడ్నీ సంబంధిత వ్యాధితో చికిత్స పొందుతూ ఈ నెల 13న మృతిచెందాడు. బాబూరావు హోటల్ నడుపుతూ జీవనం సాగించేవాడు. 1997లో 10వ తరగతి చదువుకున్న బాల్యమిత్రులు విషయం తెలుసుకుని బాబూరావు కుటుంబానికి రూ.19వేలు ఆర్థికసాయం అందించి తమ స్నేహాన్ని చాటుకున్నారు. ఈ నగదును బాల్యమిత్రులు ఈర్ల రామ్మోహనరావు, కీసరి రాములు, వెంకటరమణ, కనుకుంట్ల వెంకటరమణ ఆధ్వర్యంలో భార్య లలిత, కుమారుడు సందీప్, కుమార్తె సాధనలకు అందించారు. సాయం చేసిన వారిలో నరుకుళ్ల రవిబాబు, శెనగపాటి ప్రసాద్, కవిత, ఈర్ల

మిత్రుని కుటుంబసభ్యులకు ఆర్థికసాయం అందజేస్తున్న మిత్రులు

రామ్మోహనరావు, వెంకటరమణ, రాములు, సంధ్య, నాగమణి, చంద్రకళ, వెంకటేశ్వర్లు, దుర్గ, చిన్న బాబూరావు, మజార్‌ఖాన్, సుమన్, అశోక్‌రెడ్డి ఉన్నారు.

అంబేద్కర్ భవనం మంజూరుకు ఎమ్మెల్యే హామీ

చంద్రుగొండ, అక్టోబర్ 25 : చంద్రుగొండలో అంబేద్కర్‌భవనం మంజూరు చేస్తానని ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు హామిఇచ్చారు. బుధవారం ఆయన స్వగృహంలో చంద్రుగొండకు చెందిన దళితసంఘం నాయకులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. అంబేద్కర్‌భవన్ మంజూరుకు వినతిని సమర్పించి, దళితబంధు పథకం మరింత మందికి వచ్చేలా చూడాలని కోరారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే మెచ్చా బీఆర్ఎస్ ప్రభుత్వం దళితుల అభ్యున్నతికి పాటుపడుతుందని, అంబేద్కర్ విధానాలు అమలు చేస్తున్న ఏకైక నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు.

ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావును సన్మానిస్తున్న దళిత సంఘం నాయకులు

నేడు మండల సర్వసభ్య సమావేశం

అన్నపురెడ్డిపల్లి, అక్టోబర్ 25 : మండల కేంద్రంలోని రైతువేదికలో గురువారం ఎంపీపీ సున్నం లలిత అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో అన్నపూర్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు సమావేశం నిర్వహించడం జరుగుతుందని, అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలం హాజరుకావాలని కోరారు.

సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన

అవగాహన కల్పిస్తున్న హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు

చంద్రుగొండ, అక్టోబర్ 25 : సైబర్ నేరాలపై చంద్రుగొండలో బుధవారం పోలీసులు ప్రజలకు అవగాహన కల్పించారు. పోన్‌లో వచ్చే ప్రతి మెసెజ్‌ని క్లిక్ చేయరాదని, ఆధార్‌కార్డు నెంబర్ బ్యాంక్ ఖాతా నెంబర్, ఓటీపీ నెంబర్లు ఎవరికీ చెప్పవద్దని ప్రజలకు తెలిపారు. అపరిచిత వ్యక్తులు ఫోన్లు చేసి బ్యాంకు ఖాతాల సమాచారం అడుగుతారని ఎవరు తొందరపడి సమాచారం ఇవ్వరాదన్నారు. కార్యక్రమంలో పోలీసులు వెంకటేశ్వర్లు, కృష్ణ, శ్రీనివాస్‌లు ప్రజలకు అవగాహన కల్పించారు.

రూ.1.12 లక్షలు పట్టివేత

అశ్వారావుపేట, అక్టోబర్ 25 : ఎటువంటి ఆధారాలు లేకుండా తరలిస్తున్న నగదును పోలీసులు తనిఖీల్లో పట్టుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంనకు చెందిన సంజయ్ కుమార్ బుధవారం కారులో కుక్కునూరు వెళ్తున్నాడు. స్థానిక రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్ట్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా ఎస్సై సంజయ్ కుమార్ కారులో రూ.1,12,500 నగదును గుర్తించారు. నగదుకు ఎటువంటి ఆధారాలు చూపకపోవడంతో సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు.